జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం గురువారం 13-6-2024

పేజీలు :8





# అర్హులైన పేదలందరకీ ఇందిరమ్మ ఇళ్లు అమలు చేస్తాం.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ఖమ్మం ప్రతినిధి జూన్ 12(ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్టంలో రాబోయే ఐదు సంవత్సరాల్లో అర్హులైన పేదలందరకీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట, పట్వారీగూడెం, కామంచికల్, పడమటి తండా, జాన్ బాద్ తండా, దారేడు గ్రామాల్లో మంత్రి పర్యటించారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాంరెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తానని ఆయన తెలిపారు. అతికొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత కరెంటు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పాలేరు తన సొంత ఇల్లని, ప్రజలు ఇచ్చిన పదవితో వారి కోరికలు అన్నీ తీరుస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మీ నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

2 లో









# పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రులు

# సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

- ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఒక మోడల్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 12(ప్రజా జ్యోతి) :** సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మ్మం కలెక్టరేట్ లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లా ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నార వ్యవసాయానికి

మిగతా 3లో



# పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రులు

**ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

**ఖమ్మం ప్రతినిధి జూన్ 12(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఎన్. ఎస్. కెనాల్ కాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందని, పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తి లో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర



ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనకాడదని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2 వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి, కార్పోరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు. పేద పిల్లలే అగ్రస్థానంలో వుండేలా, విద్యాశాఖ కు సంబంధించి, ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సి ద్వారా సుమారు 10 వేల పోస్టుల భర్తీచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాల ల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పాఠశాలలు పునఃప్రారంభం నాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారుచేయించామన్నారు. కటింగ్, కాజా, బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యత తో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి... ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్12 ప్రజా జ్యోతి.. ఆర్. సి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పాఠశాల పునః ప్రారంభోత్సవ సందర్భంగా మండల పరిధిలోని సిద్ధారం లో ఉన్నత పాఠశాలలో ఆమె ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలలో ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం పథకం, పుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తున్నారని మేమంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థాయిలో ఉన్నామని ఇలాంటి పథకాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు... మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి బృహత్తర కార్యక్రమాలతో పిల్లలకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వివరించారు. పిల్లలు ఆడుకునేందుకు విశాలమైన స్థలము వుంటుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ నాగేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం శైల కుమారి కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసరావు గాదే చెన్నారావు కమల్ భాష దోమ ఆనంద్ ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత మన జలగం....ఎమ్మెల్యే.



**సత్తుపల్లి జూన్12 ప్రజా జ్యోతి ఆర్. సి:** అభివృద్ధి ప్రదాత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. బుధవారం జలగం వెంగళరావు 24 వ వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఏ జేవియర్ పార్కు లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి చరిత్రను పుటాలలో ఎక్కించిన ఘనత జలగం కుటుంబానికి చెందుతుందని, అభివృద్ధిలో ముందు ఉంచి ఖమ్మం జిల్లాను భవిష్యత్తు కోసం ఎంతో అభివృద్ధి చేశారని అలాంటి ముఖ్యమంత్రి మన ఖమ్మం జిల్లా వ్యక్తి కావటం, మన నియోజకవర్గ వ్యక్తి కావడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు కమల్ పాష దోమ ఆనంద్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి నరుకుళ్ళ అప్పారావు గఫార్ సందీప్ గౌడ్ యోహాను అక్కి రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్య శ్రేష్టకరం.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ.

**ఎంపీపీ శకుంతల కిషోర్.**

**కారేపల్లి, జూన్12, ప్రజా జ్యోతి: :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల కిషోర్ మాట్లాడుతూ పాఠశాల పున:ప్రారంభ నేపథ్యంలో గతంలో కంటే ఎక్కువగా విద్యార్థుల సంఖ్య ఉండేవిధంగా ఉపాధ్యాయులు చూసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉండాలని విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులను భవిష్యత్తు తరాల ఆశాజ్యోతి గా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పాఠశాలలకు పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్పాహారం సైతం అందించాలనే సంకల్పంతో ఉన్నారని ఆ దిశగా ముందడుగు పడితే పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఎంపీడీవో జి సురేందర్, పంచాయతీ కార్యదర్శి యాకలక్ష్మి, సూపరిండెంట్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఉపాధ్యాయులు శ్యామల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.

**కారేపల్లి, జూన్12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలోని బేడి బుడగ జంగాల కాలనీలో శ్రావణి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాదారం ఎంపీటీసీ దంపతులు భాగం రూప నాగేశ్వరరావు బుధవారం శ్రావణి భర్త పస్తం సురేష్ కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రావణి కి నివాళులర్పించి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిలిపి ధైర్యంగా ఉండాలని, కష్టనష్టాలలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సయ్య, తన్నీరు శేఖర్, గుర్రం కిట్టు, కొండపల్లి రామనర్సయ్య, భూతం దర్గయ్య, భూతం రామచందర్, కొండపల్లి వెంకన్న, పస్తం సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కిలారి అప్పారావు.

**కారేపల్లి, జూన్12, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ అనుబంధ సంఘమైన కిసాన్ కాంగ్రెస్ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన కిలారి అప్పారావు నియమితులయ్యారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని బుధవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, కిలారి అప్పారావును నియమిస్తూ, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కిసాన్ కాంగ్రెస్ సంఘాన్ని బలోపేతం చేయాలని, జిల్లా నలుమూలల అట్టడుగు స్థాయి నుండి కిసాన్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేసి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, రైతు సంఘానికి సంబంధించిన రోజువారీ సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా ఉండాలని పేర్కొన్నారు. కాగా తనకు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా అప్పారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సహకార సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైరా యూత్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్ నాయక్, గుగులోతు భీముడు, మేదరి రాజా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి



కావాల్సిన సాగు నీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారు చేసుకుని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాది లోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పండ్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదల శాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఒక మోడల్ గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమీక్ష లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు పుల్అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. సమీక్ష లో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పాలేరుకు సంబంధించి 20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చన్నారు. సీజన్ లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు, చిన్న చిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యం తో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అభివృద్ధి పరచాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పన దిశగా చర్యలు వేగం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లచే పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ.



**కారేపల్లి, జూన్12, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని దుబ్బ తండా ఎంపీటీసీ దారావత్ పాండ్యా నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండ్యా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలలో విద్యార్థులు అధికంగా చేరే విధంగా చేపట్టడం సంతోషకరమైన విషయం అన్నారు. దీంతోపాటుగా పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పాఠశాలలో ఉండే ప్రతి విద్యార్థిని తమ కొడుకులా భావించి చదువుతోపాటు విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మదా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి.







**ఎంపీపీ సామినేని హరిప్రసాద్.**

**ముదిగొండ జూన్ 12(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అన్నారు.మండలంలోని మేడేపల్లి ముదిగొండ,చిరుమర్రి,న్యూలక్ష్మీపురం తదితర గ్రామాల పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం నూతన పాఠ్య,నోటు పుస్తకాలు, దుస్తులను ఆయన లాంఛనీయంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను,చదువును విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పని చేసినప్పుడే,ప్రభుత్వ పాఠశాలకు గుర్తింపుతో పాటు,విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సామినేని హరిప్రసాద్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,ముదిగొండ, చిరుమర్రి న్యూలక్ష్మీపురం, మేడేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శాంతి,ఎన్విక ప్రసాద్, మైత్రి, బండి నాగేశ్వరరావు,కెజిబివి ఎస్ఓ బండారు ఇందిరా, ఉపాధ్యాయులు ఎస్కే లాజర్,చిరుమర్రి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కోలేటి ఉపేందర్, మేడేపల్లి హైస్కూల్ పిఈటి బి కృష్ణయ్య, పంచాయతీ సెక్రెటరీలు పి సంపత్,మహమ్మద్ సాహెబ్ ఆలీ,రాంబాబు,న్యూలక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచులు మహమ్మద్ అజ్గర్,వాగదాని కన్నయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు వెలుగు సీసీలు,వివిఓలు పాల్గొన్నారు.

# ఏపీలో సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం..

**ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన ఎన్టీఆర్ అధ్యక్షులు గుమ్మా హరి..**

**తల్లాడ, జూన్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** లిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమానికి తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి తరలివెళ్లారు. బుధవారం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతోపాటు ప్రమాణస్వీకార కార్యక్రమానికి విజయవాడ వెళ్లారు. గుమ్మా హరి తెదేపా పార్టీకి నమ్మిన కార్యకర్తగా, చంద్రబాబుకి వీరాభిమానిగా ఉన్నారు. గతంలో ఎన్టీఆర్ పేరు మీదగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి వెళ్లడం సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఈ ఐదేళ్లపాటు మంచి పాలన అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తెదేపా నాయకులు ఉన్నారు.



# సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

బోనకల్, జూన్ 12, ప్రజాజ్యోతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వరుసగా నాలుగోసారి ముఖ్యమంత్రిగా గెలిచి గన్నవరం ఐటీ పార్క్ వద్ద బుధవారం ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బోనకల్ మండల వ్యాప్తంగా ఉన్న తెలుగు తమ్ముళ్లు ప్రమాణ స్వీకారానికి కదలి వెళ్లారు. కార్యక్రమానికి వెళ్లిన వారిలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, తెదేపా నాయకులు తూము పురుషోత్తం, మామిళ్ళ నరసింహారావు, గొల్లపల్లి నాగేశ్వరరావు, ఇసంపల్లి వెంకన్న,మల్లాది లింగయ్య, బంధం రంగయ్య, బంధం హుస్సేన్, బొద్దులపల్లి రామారావు, చావా శేషగిరిరావు, షేక్ ఖాసీం సాహెబ్, మంద నరేందర్ మంద సురేందర్,వట్టికుంట నవీన్ వట్టికొండ జగదీష్,కన్నెపోగు రవీంద్ర,జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు సజ్జనపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనిని సందర్శించిన సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్



**సత్తుపల్లి, జూన్ 12:(ప్రజా జ్యోతి) :** సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ గా విధులు చేపట్టిన వి. శ్రీనివాస్ బుధవారం సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని ని సందర్శించారు. దీనిలో భాగంగా సెక్యూరిటీ సిబ్బంది చేయవలసిన విధి విధానాలను ఆయన సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది పాటించవలసిన క్రమశిక్షణ, యూనిఫామ్ నిర్వహణ, భద్రత విషయాల్లో కీలక అంశాలను సిబ్బందితో చర్చించారు. విధులు చేపట్టగానే సత్తుపల్లి జలగం వెంగళరావు గని ని సందర్శించినందుకు సెక్యూరిటీ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి పూలగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ కె. రాజయ్య, జమేదర్ దేవదానం, విజయేందర్, మల్లేష్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ కే.ఎస్.వి.వి నారాయణ, పి.నారాయణ, ఎం. జోసెఫ్, వెంకటేష్, కనకయ్య, సురా సురేష్, పెరుగు రాంబాబు, ప్రైవేట్ సూపర్వైజర్స్ గుర్రం రామకృష్ణ, నక్క శ్రీనివాస్,సాలి సురేష్, చింతపండు.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో సుబ్రహ్మణ్యస్వామి హోమం.

**ఎంపిటీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**



**కారేపల్లి, జూన్ 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల రామాలయం నందు సుబ్రమణ్య స్వామి హోమం నిర్వహించారు. ఎంపిటీసీ రూప నాగేశ్వరరావు దంపతుల కుమారుడు శ్రీ సామిత్ చే ఈ హోమం నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సురేష్ శర్మ ఈ హోమం విశిష్టతను తెలుపుతూ సుబ్రహ్మణ్య స్వామిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ సుబ్రహ్మణ్య భగవానుని ఆరాధించడంలో మొదటి అతి ముఖ్యమైన ప్రయోజనం కుజ లేదా మాంగళిక దోషాల పరిష్కారం అవుతాయన్నారు. ఈ హోమం నిర్వహించే వారికిభగవంతుడు అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ఇచ్చే గురువుగా పరిగణించబడ్డాడు. అన్నారు అతన్ని గుహ అని కూడా పిలుస్తారు, అతను తీవ్రమైన అనారోగ్యాలను తొలగిస్తాడు, మంచి ఆరోగ్యం బలాన్ని ఇస్తాడన్నారు. మీ కుటుంబం సుబ్రహ్మణ్య భగవానుడి రక్షణను పొందుతుంది, అడ్డంకులు ప్రమాదాల నుండి రక్షింపబ డతారన్నారు. సుబ్రహ్మణ్య షష్ఠి అనేది శివుడు మరియు పార్వతి కుమారుడైన సుబ్రహ్మణ్య (సుబ్రహ్మణ్య)కి అంకితం చేయబడిన హిందూ పండుగ అన్నారు. ఇది మార్గశిర మాసంలో శుక్ల పక్షంలో ఆరవ రోజు (షష్ఠి) వస్తుందని తెలుపుతూ భక్తులు సుబ్రహ్మణ్య స్వామిని ప్రసన్నం చేసుకోవడానికి అనుగ్రహాన్ని పొందేందుకు ఉపవాసాలు చేస్తారన్నారు. ఈ హోమ కార్యక్రమంలో రవేష్, రైవత్, గుర్రం కిట్టు ,చాగంటి అభిలాష్, దొడ్డపూడి గౌతమ్, నిఖిల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే పురుగుమందులు, విత్తనాలు విక్రయించాలి..

**ఏడిఏ నరసింహారావు, ఏవో తాజుద్దీన్..**

**తల్లాడ, జూన్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడతో పాటు మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామాల్లో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యూ. నరసింహారావు బుధవారం పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ తో కలిసి ఆయన దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు ఎవరైనా విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను ఎం ఆర్ పి ధరలకే అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, పి ఓ ఎస్ మెషీన్ ద్వారానే ఎరువుల విక్రయాలను జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ క్లస్టర్ ఏఈఓ గురుమూర్తి, మిట్టపల్లి క్లస్టర్ ఏఈఓ నరేష్ ఉన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ స్రవంతి

### పలు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహణ




**బోనకల్, జూన్ 12,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని అల్లపాడు,రావినూతల గ్రామాల్లో బుధవారం హెల్త్ క్యాంపులను డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఆళ్లపాడు లో డయేరియా కేసులు నమోదు అవుతున్న కారణంగా హెల్త్ క్యాంపులు నిర్వహించి లక్షణాలు ఉన్నవారికి వైద్యంతో పాటు అవసరమైన మందులు ఇచ్చి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు,ఆహారం కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుందని కావున నీటిని కాచి చల్లార్చితాగాలన్నారు. ఎప్పటికపుడు ఆహారం సిద్ధం చేసుకొని తినాలని సూచనలు తెలిపారు. ఈ సీజన్ లో మాంసాహారం, బయట తిను బండారాలకు దూరంగా ఉండలని, ఇంటి వద్ద తయారు చేసిన ఆహారం, కూరగాయలు శుభ్రమైన ఉప్పు నీటితో కడిగిన తర్వాత ఉపయోగించాలన్నారు. రావినూతలలో నిర్వహించిన క్యాంపు నందు 61 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, డయేరియా కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఆళ్లపాడు క్యాంప్ నందు 42మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో 3కి స్వల్ప డయేరియా లక్షణాలు కనిపించాయని అన్నారు. లక్షణాలు స్వల్పంగా ఉన్న కారణంగా వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ప్రజలందరూ ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించి అప్రమత్తంగా ఉండలాని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆధ్వర్యంలో ఆళ్లపాడు,రావినూతల,బోనకల్ గోవిందాపురం(ఎల్) గ్రామంలో 18 వాటర్ శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టింగ్ కు పంపటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎచ్ఓ పీ.శ్రీనివాసరావు, డాక్టర్ సాయి ప్రియాంక,హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పీ.రాజ్యలక్ష్మి,సింధు, పంచాయతి సెక్రటరీ పరశు రాం,ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**కొణిజర్ల జూన్ 12 ప్రజా జ్యోతి :** పెద్దగోపతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె మార్కు అధ్యక్షతన నిర్వహించి నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు బోనోతు రాందాస్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి పాఠశాలకి మన రాష్ట్రానికి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎస్సై శంకర్, ఎంపీటీసీ వడ్డే రమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు శైలజ, మాజీ ఎంపిటిసి వడ్డే నారాయణ, పంచాయతీ సెక్రెటరీ కిరణ్,మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

- యుద్ధ ప్రాతిపదిన మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం
- పనులను పరిశీలించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి:** దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం వరకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల నుండి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, నదీ తీరం వెంబడి ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. రూ. 690.52 కోట్ల వ్యయ అంచనాలతో నదికి కుడి వైపు 8.5 కి.మీ., ఎడమ వైపు 8.5 కి.మీ. మేర మొత్తం 17 కి.మీ. ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు, ఈ వాల్ ఎత్తు గరిష్టంగా 11 మీటర్లు, కనిష్టంగా 6 మీటర్లు వుండనున్నట్లు ఆయన అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృధా అయినట్లు, ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి, నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మున్నేరు కు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు భూములను సర్వే చేపట్టి, ప్రయివేటు భూముల సేకరణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని మంత్రి తెలిపారు. గోళ్ళపాడు ఛానల్ ఇన్ లెట్ ఎక్కడ చేశారో చూసి, అదే మాదిరిగా డ్రైన్ వాటర్ ఇన్ లెట్ చేయాలన్నారు. ప్రారంభ పాయింట్, ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరు లో చేరకుండా ఉంటుందని తెలిపారు. పదిరోజుల్లో తిరిగి పనుల పరిశీలనకు రానున్నట్లు, పనుల్లో పురోగతి కనిపించాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే, ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇర్రిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ

### విద్యా ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేస్తాం

### ప్రధానోపాధ్యాయులు నాగమణి

**బోనకల్, జూన్ 12, ప్రజా జ్యోతి:ద** వేసవి సెలవు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో పునర్ ప్రారంభం అయ్యాయి. మండల పరిధిలోని గల 22గ్రామాల పరిధిలోని విద్యార్థులతో పాటు చిన్నబిరవల్లి పాఠశాలలో ప్రారంభంలోనే పాఠ్య పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. రాష్ట్ర చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పునర్ ప్రారంభం మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయటం శుభ పరిణామని గ్రామ పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మీద ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పాఠశాలలకు అవసరమైనటువంటి అన్ని సౌకర్యాలు మెరుగు పరచటానికి అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలకు అవసరమైన నిధులను ఇవ్వటం జరిగిందని,అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా సుమారుగా 2 లక్షల రూపాయలు నిధులు మంజూరవ్వగా వాటి ద్వారా పిల్లలకు తాగునీటి సౌకర్యం,బాల- బాలికలకు వేరువేరుగా టాయిలెట్ సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, స్కూల్ మైనర్ రిపేర్లు, అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్ యొక్క ఎన్రోల్మెంట్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇంకొక టీచర్ పోస్టు మంజూరు అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు విద్యతోపాటు ఆటపాటలతో మానసిక వికాసం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలల్లో భట్టి విధానం వల్ల పిల్లల యొక్క మానసిక స్థితి దెబ్బతింటుందని ఈ సంవత్సరం నుంచి కార్పొరేట్ స్కూల్స్ దీటుగా ఇంగ్లీష్ మీడియం , సెమీ రెసిడెన్షియల్ సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని గ్రామ ప్రజలు తమ పిల్లలను బడిలో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు సునీత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనూష, ఎఫర్ట్ సంస్థ నిర్వాహకరాలు నరసమ్మ ,మాజీ ఉప సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్ రావు, గ్రామ పెద్దలు చంద్ర వెంకటరావు, బుద్ధ భూపాల్, జర్నలిస్ట్ మర్సకట్ల సంజీవరావు అంగన్వాడి టీచర్స్ ఎం నాగలక్ష్మి, ఎం మరియమ్మ, అమ్మ ఆదర్శ కమిటీ మెంబర్స్, పాఠశాల పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.















# బస్సులో సామాన్య ప్రయాణికుడిలా ప్రయాణించిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

- -కరెంటు మంచిగా వస్తుందా?
- -ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది?
- -మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాము
- -రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటమే మా ప్రభుత్వ లక్ష్యం
- -6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం
- -మా ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు
- -బస్సులో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి :** కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నదని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నదని, గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని, అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య - ప్రధానోపాధ్యాయులు ఎండీ రహీముద్దీన్

### పాఠశాల ప్రారంభం రోజే ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల పంపిణీ




**బోనకల్ , జూన్ 12, ప్రజా జ్యోతి:** మండలంలో సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని మోటమర్రిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ రహీముద్దీన్ తెలిపారు.మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్లోని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను, యూనిఫాంలను ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు విద్యార్ధులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎండి రహీముద్దిన్ మాట్లాడుతూ ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. అలాగే మంచి అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని, వీరు అంకిత భావంతో పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



